
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
శనివారం
28 ఫిబ్రవరి 2026
పేజీలు : 8






**ఖమ్మం, (జనంసాక్షి):** ఖమ్మం జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ పరిధి లోని వసతిగృహాల నిర్వహణ అంతంత మాత్రంగానే ఉంది. జిల్లా అధికారి ఎన్ని సూచనలు చేసినప్పటికీ, క్షేత్రస్థాయి పర్యటనలు చేసిన ఏఎస్సిడిఓల పర్యవేక్షణ లోపంతో పాలనలో లోటుపాట్లు కలుగుతు న్నాయి. ముఖ్యంగా వారు ఉద్యోగం చేసేది ఒకచోట, ఇన్చార్జి బాధ్యతలు నిర్వర్తించేది మరోచోట కావడంతో పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. ఈ శాఖ పరిధిలో ఖమ్మం, సత్తుపల్లి, మధిర ఏఎస్సిడిఓ పోస్టులు ఉన్నాయి. వీటిలో మధిర మినహా ఖమ్మం, సత్తుపల్లి పోస్టులకు ఇన్చార్జిలు ఉన్నారు.

**దూరం భారమై..**

ఖమ్మం, సత్తుపల్లి ఏఎస్సిడిఓ పోస్టులకు ఇన్చార్జిగా పనిచేస్తున్న ఇద్దరు అధికారులకు పని భారం ఎక్కువవుతుంది. సత్తుపల్లి ఏఎస్సిడిఓగా పనిచేస్తున్న వీరయ్య కారేపల్లి పోస్ట్ మెట్రిక్ వసతిగృహం సంక్షేమ అధికారి. ఖమ్మం ఏఎస్సిడిఓగా పనిచేస్తున్న అబ్దుల్ రావూఫ్ రాజేశ్వరపురం ప్రీ మెట్రిక్ వసతిగృహం సంక్షేమ అధికారిగా పనిచేస్తున్నారు. వీరి ఇరువురు కు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించడంతో వారు వారి పరిధిలోని వసతిగృహ పాలన వ్యవహారాలు చక్కబెడుతూ, డివిజన్ వ్యాప్తంగా ఉన్న సుమారు 20 వసతిగృహాల పర్యవేక్షణ బాధ్యతలు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో పర్యవేక్షణకు ప్రతిరోజు ఇతర వసతి గృహాలకు వెళుతుండటంతో తమ వసతి గృహంలో పాలనపై పూర్తిస్థాయిలో దృష్టి సారించడం లేదనే విమర్శలు ఉన్నాయి.

**సమస్యలకు నిలయంగా కారేపల్లి వసతి గృహం**

కారేపల్లి లోని పోస్ట్ మెట్రిక్ బాలుర వసతిగృహం సమస్యలకు నిలయంగా మారింది. ఈ వసతి గృహానికి సంక్షేమాధికారిగా పనిచేస్తున్న వీరయ్య సత్తుపల్లి ఇన్చార్జి ఏఎస్సిడిఓగా సైతం పనిచేస్తున్నారు.

మిగతా 3లో

- కొసరు పై ఉన్న శ్రద్ధ అసలుపై లేదు
- ఇన్చార్జి ఏఎస్సిడిఓల పాలన అస్తవ్యస్తం
- సమస్యలకు నిలయంగా కారేపల్లి వసతిగృహం
- ఇది ఖమ్మం షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ పరిస్థితి



## యాసంగి పంటకు నీటిని విడుదల చేయాలి

**సూర్యాపేట (జనంసాక్షి):**
యాసంగి పంటకు నీటిని విడుదల చేయాలను కోరుతూ సెక్రటేరియట్ లో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్ వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దామిడి రమేష్ రెడ్డి, కాకి కృపాకర్ రెడ్డి, పెన్ పహాడ్ మండల పార్టీ అధ్యక్షుడు తూముల సురేష్ రావు, ఆత్మకూర్(ఎస్), పెన్ పహాడ్ మండల సర్పంచులు, మండల నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులను ప్రారంభించాలని మంత్రికి వినతి

**నూతనకల్.. ఫిబ్రవరి 27 ( జనంసాక్షి):** మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామం నుండి తొమ్మిది కిలోమీటర్ల వరకు నిలిచిపోయిన రోడ్డు పనులను పున ప్రారంభించాలని కోరుతూ శుక్రవారం హైదరాబాదు లోని తెలంగాణ సచివాలయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ లో మినిస్టర్ ఛాంబర్స్ లో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) కు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ వినతి పత్రం అందజేసినట్లు తుంగతుర్తి నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు పాల్వాయి నాగరాజు



తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు భాగంగా రోడ్డు పనులను ప్రారంభించేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని తెలిపారు.

# యువ భారత సమగ్ర నివాస పాఠశాలకు స్థల పరిశీలన

### నాణ్యమైన విద్య లక్ష్యంగా ప్రభుత్వ ముందడుగు

**నిడుమనూరు, ఫిబ్రవరి 27 జనం సాక్షి:**
నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం యువ భారత సమగ్ర నివాస పాఠశాలలను ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం నిడుమనూరు మండలంలోని ఊట్కూరు గ్రామం వద్ద నాగార్జునసాగర్ శాసన సభ్యుడు కుందూరు జైవీర్ రెడ్డితో కలిసి ప్రతిపాదిత పాఠశాల నిర్మాణానికి అనుకూలమైన స్థలాన్ని పరిశీలించారు.కేజీ నుండి పీజీ వరకు ఒకే ప్రాంగణంలో అన్ని వర్గాల విద్యార్థులకు సమగ్ర విద్యా సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ పేర్కొన్నారు. చిన్నారులు కేజీలో చేరి పీజీ వరకు నిరంతరాయంగా విద్యను అభ్యసించే విధంగా పాఠశాలను రూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు. ఆధునిక సౌకర్యాలతో విద్యార్థుల సమగ్రాభివృద్ధికి అవసరమైన అన్ని ఏర్పాట్లు ఉండేలా నిర్మాణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు.విశాలమైన తరగతి గదులు, శాస్త్ర, కంప్యూటర్ ప్రయోగశాలలు, డిజిటల్ గ్రంథాలయం, పఠన మందిరం, విస్తారమైన క్రీడా మైదానాలు, బాలురు, బాలికల కోసం వేర్వేరు వసతి



గృహాలు, పరిశుభ్రమైన భోజనశాల వంటి సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. పరిశీలించిన స్థల విస్తీర్ణం, రవాణా, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల అనుకూలతలను సమీక్షించారు. నిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభించి, విద్యార్థులకు ఉత్తమ వాతావరణంలో విద్య అందించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా శాసన సభ్యుడు కుందూరు జయవీర్ రెడ్డి మాట్లాడుతూ, ఆధునిక సదుపాయాలతో ఏర్పడనున్న ఈ పాఠశాల జిల్లాలో విద్యారంగానికి కొత్త దిశానిర్దేశం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒకే ప్రాంగణంలో అన్ని విద్యా సౌకర్యాలు ఉండడం విద్యార్థుల ప్రతిభాభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. భూసేకరణకు ఊట్కూరు గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ ఉప కలెక్టర్ నారాయణ అమిత్, తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో హిమబిందు, నిడుమనూరు మార్కెట్ కమిటీ అధ్యక్షుడు అంకటి సత్యం, గ్రామ సర్పంచ్ వసుమతి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**హుజూర్ నగర్ రూరల్, ఫిబ్రవరి 27 (జనంసాక్షి):**
ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకొని కేసునమోదు చేసినట్లు స్థానిక ఎస్సై బండి మోహన్ బాబు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్లవారుజామున 6 గంటల సమయంలో వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో కోదాడ మండలం చిమిర్యాల వద్ద పాలేరు వాగు నుండి ట్రాక్టర్ లో ఇసుకను రవాణా చేస్తుండగా మండల పరిధిలోని గోపాలపురం వద్ద ఇసుక ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఆయన తెలిపారు.





## నందనం గ్రామంలో ఘనంగా భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ

### ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ

**భువనగిరి రూరల్, ఫిబ్రవరి 27 (జనంసాక్షి)**

భువనగిరి మండలం నందనం గ్రామంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.కార్యక్రమంలో పూర్ణగిరి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం చైర్మన్ రావి సురేందర్ రెడ్డి, భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్లా రేఖా బాబు రావు, మున్సిపల్ చైర్మన్ తంగలపల్లి శ్రీవాణి రవి కుమార్, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కొండాపురం గణేష్, గ్రామ శాఖ అధ్యక్షులు కొండాపురం చంద్రమౌళి, మోగులెయ్య, నాగెల్లి సత్యనారాయణ, పెంటా రెడ్డి, కొండాపురం వెంకట భాస్కర్, అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠాపన ప్రధాన కార్యదర్శి కొండాపురం బాలరాజు, వేమలేశ్ యూత్ అధ్యక్షులు కానుకుంట్ల కొండల్, పడమటి గణేష్ రెడ్డి, కొండాపురం జానీ, సన్నీ, పౌలు, నానీ తదితరులు పాల్గొన్నారు.

## మాడుగులపల్లిలో ముగిసిన వార్డు సభ్యుల రెండో బ్యాచ్ శిక్షణ



**మాడుగులపల్లి, ఫిబ్రవరి 27 (జనంసాక్షి):**

నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండల కేంద్రంలోని ఎంఆర్సీ భవనంలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు నిర్వహిస్తున్న ఐదు రోజుల జనరల్ ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం రెండో బ్యాచ్ శుక్రవారంతో విజయవంతంగా ముగిసింది. జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ ముగింపు కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ ) వంశీధర్ పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ స్వరాజ్య స్థాపనలో వార్డు సభ్యుల పాత్ర కీలకమని, వారు తమ విధులు, బాధ్యతలు పంచాయతీ నిధుల వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ) తయారీలో సభ్యుల భాగస్వామ్యం అవసరమని, పారదర్శకమైన పాలనతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు సంగీత,పంచాయతీ కార్యదర్శులు కాశీం,సతీష్, వనకర్, షకీరా బేగం,శిక్షణ పొందిన వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

### మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి పిలుపు

**హాలియా, ఫిబ్రవరి 27 జనంసాక్షి:**



ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి తెలిపారు. ఈ శిబిరం ఫిబ్రవరి 28న అనుముల ప్రాథమిక పాఠశాలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుందని వెల్లడించారు. కుందూరు జానారెడ్డి, నల్గొండ పార్లమెంట్ సభ్యుడు కుందూరు రఘువీర్ రెడ్డి, నాగార్జునసాగర్ శాసనసభ్యుడు కుందూరు జైవీర్ రెడ్డి ఆధ్వర్యంలో నిత్య సేవా సంఘం ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు.. ఈ శిబిరంలో వివిధ విభాగాల వైద్యులు పాల్గొని ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందించనున్నట్లు తెలిపారు. నాగార్జునసాగర్ నియోజకవర్గం లోని అన్ని మండలాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలని కోరారు. ప్రజలందరూ పెద్ద సంఖ్యలో హాజరై శిబిరాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## సూర్యాపేట పట్టణ సమగ్రాభివృద్ధికి కృషి

### మున్సిపల్ చైర్ పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన మొరిశెట్టి నివేదిత లక్షాది



**సూర్యాపేట(జనంసాక్షి):**

సూర్యాపేట పట్టణ సమగ్రాభివృద్ధికి తన వంతు బాధ్యతగా కృషి చేస్తానని సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ గా ఆమె బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె సమావేశంలో మాట్లాడుతూ పట్టణంలో నెలకొన్న త్రాగునీటి సమస్య పరిష్కారానికి పైప్ లైన్ లేని ప్రాంతాలలో పైప్ లైన్లు వేయుటకు గాను 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి నిధులను కేటాయిస్తూ తొలి సంతకం చేస్తున్నట్లు ప్రకటించారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.మున్సిపాలిటీ శివారు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఆ కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చైర్ పర్సన్ కు రాష్ట్ర పర్యాటక అభివృద్ధి చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డితో పాటు పీసీసీ ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండీ. అంజద్ అలీ,కౌన్సిలర్లు, ప్రముఖులు, రాజకీయ నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# భారతీయ హస్తకళలు ఎంతో గొప్పవి

### సామాజిక విజ్ఞాన కళాశాల విద్యార్థులకు “మిమి క్రాఫ్ట్స్” లో ఉచిత శిక్షణ



**చౌటుప్పల్ ఫిబ్రవరి 27 (జనంసాక్షి)**

భారతీయ హస్తకళలు ఎంతో ప్రాచీనమైనవని, ఈ కలలకు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ ఉన్నట్లు ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ కే కృష్ణమూర్తి తెలిపారు.ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం సామాజిక విజ్ఞాన కళాశాల లో దుస్తులు డిజైన్ల తయారీ కోర్సు చదువుతున్న విద్యార్థులకు చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం టెక్స్ టైల్ పార్కులోని మిమి క్రాఫ్ట్స్ లో శుక్రవారం ఆయన ఉచితంగా స్క్రీన్ ప్రింటింగ్, బ్లాక్ ప్రింటింగ్, బాతిక్ ప్రింటింగ్ లలో శిక్షణ ఇచ్చారు. భారతీయ హస్తకళలు ఎంతో గొప్పవని వివరించారు. పూర్వకాలం నాటి ప్రింటింగ్ పద్ధతులను నేటి తరానికి అనుగుణంగా మార్పులు చేసి ఫ్యాషన్ వస్త్రాలను రూపొందిస్తే ఉపాధి అవకాశాలు లభిస్తాయి అని తెలిపారు. వస్త్రాలు దుస్తుల తయారీలో నిత్య నూతనంగా వ్యవహరించాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా డిజైన్లను దుస్తులను మార్పులు చేయాలని సూచనలు ఇచ్చారు.సామాజిక విజ్ఞాన కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మీ పూజ మాట్లాడుతూ, తమ కళాశాలలో పాఠాలతో పాటు క్షేత్రస్థాయిలో కార్యశాలలు ప్రత్యక్ష శిక్షణ ఇప్పిస్తున్నామని చెప్పారు. నైపుణ్యాన్ని పెంచుకుంటే ఫ్యాషన్ డిజైనర్లుగా ఇంటర్ ప్రెన్యూర్లుగా టీచింగ్ ఫ్యాకల్టీలుగా ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. మిమి క్రాఫ్ట్స్ నిర్వాహకురాలు పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## నిధుల కేటాయింపుల పెంపు కోసం ఉద్యమాలు ఉధృతం చేద్దాం

### ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్

**రామన్నపేట, ఫిబ్రవరి 27 (జనంసాక్షి):**



వికలాంగుల పెన్షన్ పెంపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో నిధుల కేటాయింపుల పెంపు కోసం ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ తెలిపారు. ఎన్ పి ఆర్ డి 16వ ఆవిర్భావ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని కక్కిరేణి, జనంపల్లి గ్రామాలలో ఎన్ పి ఆర్ డి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మగౌరవం, హక్కుల సాధన లక్ష్యాలతో 2010 ఫిబ్రవరి 21,22 తేదీల్లో ఎన్ పి ఆర్ డి ఏర్పడిందని తెలిపారు. ఈనెల 21-28 వరకు రాష్ట్ర వ్యాప్తంగా సంఘం ఆవిర్భావ దినోత్సవ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని,వికలాంగుల హక్కులను పరిరక్షణ కోసం పోరాడుతూనే, చట్టాలు, సంక్షేమ పథకాల అమలు కోసం పోరాటాలు చేస్తుందని అన్నారు. దేశ వ్యాప్తనీగా వికలాంగులకు చట్టభద్ధంగా రావాల్సిన హక్కులను సాధించడానికి వికలాంగులను ఐక్యం చేస్తుందని అన్నారు.కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వికలాంగుల చట్టాలు, హక్కులను కాలరాస్తుందని, వికలాంగుల కోసం దేశవ్యాప్తంగా ఉన్న నేషనల్ పాలసీ, నేషనల్ ట్రస్ట్, 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం వంటి వాటిని అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో వికలాంగులకు అమలు అవుతున్న రిజర్వేషన్స్ ఎత్తివేయడానికి కుట్రలు చేస్తుందని అన్నారు. వికలాంగులకు చట్టబద్ధంగా రావలసిన హక్కులను సాధించడానికి వికలాంగులు ఏకతాటిపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్.పి.ఆర్.డి జిల్లా నాయకులు పిట్ట శ్రీనివాస్ రెడ్డి జిల్లా నాయకులు వేముల సైదులు, మండల ఉపాధ్యక్షులు పున్న శ్రీధర్, ఆ గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు మెడబోయిన రమేష్ , బిక్షం, నడిగోటి సత్తయ్య, సుంకి వెంకటేశం, మానవ సత్తయ్య ఎర్రబోయిన వెంకటేశం నోముల నరసింహ పండుగ రాములు పండుగ లింగయ్య, కన్నెబోయిన మంగమ్మ, చిల్ల రమాదేవి, కన్నెబోయిన బిక్షమయ్య, చిల్ల గంగాధర్, గూడపూరి రాములమ్మ, జ్యోతి, ఉత్తరమ్మ, కోట మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పర్యటనను

# విజయవంతం చేయండి

### మాజీ సర్పంచ్ చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి



మాడుగులపల్లి, ఫిబ్రవరి 27 (జనంసాక్షి): నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం గంధ్రవాణి గూడెం గ్రామంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో, ఈ కార్యక్రమాన్ని మండల ప్రజలు, నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గ్రామ మాజీ సర్పంచ్ చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తమ గ్రామానికి రావడం సంతోషదాయకమని అన్నారు. ఈ పర్యటనలో భాగంగా గ్రామంలోని పలు అభివృద్ధి పనుల గురించి చర్చించడంతో పాటు, ప్రజా సమస్యలను నేరుగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

# పరిశుభ్రతతోనే ప్రజారోగ్యం

### ○ప్రతి వార్డులోనూ పారిశుధ్యంపై అవగాహన సదస్సులు
### ○మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు



చండూరు, ఫిబ్రవరి 27 (జనంసాక్షి) ప్రజలు పారిశుధ్యంపై అవగాహన పెంచుకొని, తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందని చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం చండూరు మున్సిపాలిటీలోని రెండవ వార్డులో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథులు కలిసి 'మార్నింగ్ వాక్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను పలకరిస్తూ, స్థానికంగా ఉన్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

**త్వరలోనే సిసి రోడ్లు, డ్రైనేజీ పనులు**

ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. మున్సిపాలిటీలో త్వరలోనే సిసి రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల పనులను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. పారిశుధ్య నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం కీలకమని పేర్కొంటూ ఆయన పలు సూచనలు చేశారు. రోడ్లపై మురికినీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త వహించాలి. ఇళ్ల వద్ద గుంతలు ఏర్పాటు చేసుకుని, ఇంకుడు గుంతల ద్వారా నీటిని మళ్లించాలి. చెత్తను రోడ్లపై లేదా డ్రైనేజీ కాలువల్లో వేయకూడదు. దీనివల్ల కాలువలు పూడిపోయి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది. ఇళ్ల మధ్య పిచ్చి మొక్కలు పెరగకుండా చూసుకోవాలి. దోమల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి. మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రతి వార్డులోనూ పారిశుధ్యంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తామని చైర్మన్ తెలిపారు. పారిశుధ్యం మెరుగుపడితేనే ఆసుపత్రుల పాలు కాకుండా ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, రెండో వార్డు కౌన్సిలర్ బుషిపాక వాసు, బోడ విజయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం



వలిగొండ, ఫిబ్రవరి 27 (జనంసాక్షి) మండలంలోని గొల్లపెల్లి గ్రామంలోని పెద్ద బావి కి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో ఎన్ ఆర్.జి. ఈ.ఎస్ నుండి విడుదలైన15 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు కు గ్రామ సర్పంచ్ చిన్నంశెట్టి రాణి మధు శుక్రవారం ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెల్లండి కృష్ణారెడ్డి, గూడూరు శివశాంత్ రెడ్డి, మంగళవారం వెంకటరెడ్డి, వడిచర్ల మల్లేష్, భిక్షం, ఉపేందర్ నాయకులు గ్రామస్తుల తదితరులు పాల్గొన్నారు.



## పోషకాహారం

# సక్రమంగా అందించాలి

వలిగొండ, ఫిబ్రవరి 27 (జనంసాక్షి) మండల కేంద్రంలోని వేములకొండ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన సర్పంచ్ ఏర్పుల వెంకటేశం, ఉప సర్పంచ్ అంబటి సాయికుమార్. వారు మాట్లాడుతూ పోషకాహారం సక్రమంగా అందించాలని, శుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సిబ్బందికి సూచనలు చేశారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో అంగన్వాడి కేంద్రానికి నూతన భవనం ఏర్పాటు చేయడానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సర్పంచ్, ఉప సర్పంచ్ లకు అంగన్వాడి టీచర్లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ ఎర్ర పద్మ యాదయ్య, సూపర్వైజర్ బాలమణి, అంగన్వాడి టీచర్లు శారద, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాడుగులపల్లిలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు



మాడుగులపల్లి, ఫిబ్రవరి 27 (జనంసాక్షి): మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఏర్పాటు చేసిన సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిటరసీ (మనీ వైస్) ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగింది. ఈ సందర్భంగా దాన్ ఫౌండేషన్ నల్గొండ కోఆర్డినేటర్ ఉయ్యాల శివ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బ్యాంకింగ్ సేవలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు పొదుపు మంత్రం ప్రతి కుటుంబం తమ ఆదాయంలో కొంత భాగాన్ని భవిష్యత్తు అవసరాల కోసం బ్యాంకుల్లో పొదుపు చేసుకోవాలని కోరారు భీమా రక్షణ ఆకస్మిక ప్రమాదాలు జరిగినప్పుడు కుటుంబానికి అండగా ఉండేందుకు ఇన్సూరెన్స్ పాలసీలు తీసుకోవడం తప్పనిసరని పేర్కొన్నారు సైబర్ భద్రత ప్రస్తుతం పెరిగిపోతున్న సైబర్ స్కామ్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులకు ఓటిపి లు, వ్యక్తిగత వివరాలు చెప్పకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అసోసియేట్ ఇందిర, మండలంలోని పలు గ్రామాల వార్డుల సభ్యులు మాట్లాడుతూ ఇలాంటి అవగాహన సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## నేడు నవభారత్ కళాశాలలో

# సైన్స్ దినోత్సవ వేడుకలు





భువనగిరి, ఫిబ్రవరి 27 (జనంసాక్షి) యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని నవభారత్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలు జరుపుతున్నామని జన విజ్ఞాన వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ కొడారి వెంకటేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్టా భాస్కర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. "విద్యావిధానం లో శాస్త్రీయ దృక్పథం " అనే అంశంపై జన విజ్ఞాన వేదిక జాతీయ కన్వీనర్ ముప్వా రామారావు, గ్రంథాలయ ఉద్యమ సంస్థ తెలంగాణ కన్వీనర్ ప్రభాకర్ చారి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి కందుకూరి సుదర్శన్, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొని మాట్లాడుతారని వారన్నారు. సైన్స్ దినోత్సవ కార్యక్రమంలో సాంస్కృతిక , సైన్స్ మేజిక్ కార్యక్రమాలుంటాయని వారు తెలిపారు.

# అసలే దూరం
# ఆపై పనిభారం

ఈ వసతి గృహంలో పారిశుద్ధ్యం నిర్వహణ గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. రేకుల గదిలో సుమారు 20 మంది విద్యార్థులు బస చేస్తుంటే మూడు ఫ్యాన్లు మాత్రమే తిరుగుతున్నాయి. ఒక ఫ్యాన్ పూర్తిగా మరమ్మత్తులకు గురైంది. ఈ వసతి గృహంలో రెండు మరుగుదొడ్లు, ఒక స్నానపు గది మాత్రమే ఉండడంతో ఉదయం సమయంలో విద్యార్థులు అష్ట కష్టాలు పడుతున్నారు. వారికి ఒక్కో రోజు చెరువుగట్టు దిక్కవుతుంది. ఇక మెనూ విషయంలో సైతం అనేక లోటుపాట్లు ఉన్నాయి. నాణ్యమైన పౌష్టికాహారం అందడం లేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. జిల్లా అధికారి పలుమార్లు గృహాలను సందర్శిస్తూ ఎన్ని సూచనలు చేసినప్పటికీ వీరిపై ఉన్న పనిభారం వల్ల పాలన సక్రమంగా సాగడం లేదు. ఈ విషయంపై జిల్లా అధికారి దృష్టి సారించి వారిపై అదనపు పని భారాన్ని తగ్గిస్తే వారికి ఉన్న వసతిని అద్భుతంగా తీర్చిదిద్దే అవకాశం ఉంది.

# విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

### మండల విద్యాధికారి నాగేశ్వరరావు నాయక్



కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 27 (జనంసాక్షి): విద్యార్థులు చదువుతో పాటు మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా ముందుకు సాగాలని మండల విద్యాధికారి నాగేశ్వరరావు నాయక్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం సైన్స్ దినోత్సవ వేడుకల్లో విద్యార్థులు అబ్బురపరిచే విధంగా వివిధ ప్రాజెక్టులను తయారు చేసి ప్రదర్శనలో అందరినీ మెప్పించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా సైన్సు ప్రదర్శనలలో విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత, నైపుణ్యాలు బయటపడతాయని అన్నారు. రోబోటిక్స్ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మూఢ నమ్మకాలపై అవగాహనను కూడా ప్రదర్శించారు. అనంతరం విద్యార్థుల నైపుణ్యాన్ని మెచ్చుకొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కట్టా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు ఉపయోగపడే ఆవిష్కరణలు చేసి విద్యార్థులు రేపటి శాస్త్రవేత్తలుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీసేందుకు మా పాఠశాల ఎల్లప్పుడు ముందుంటుందని అన్నారు. విద్యార్థులలో చిన్నతనం నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించేలా మా పాఠశాలలో బోధనలు ఉంటాయన్నారు. విద్యార్థులు తయారుచేసిన వివిధ ప్రాజెక్టులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దామోదర్ రెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ : ఎస్సై మోహన్ బాబు



**హుజూర్ నగర్, (జనంసాక్షి):** అరైవ్ ఆలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా హుజూర్ నగర్ లో మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ చేపట్టడం జరిగిందని ఎస్సై మోహన్ బాబు తెలిపారు. శు క్రవారం మండల వ్యాప్తంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ రోడ్డు నియమ నిబంధన పట్ల ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామని ఎస్సై అన్నారు. రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా జిల్లా ఎస్పీ నర్సింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు మండల పరిధిలో మైనర్ డ్రైవింగ్ చిన్న పిల్లలు వాహనాలు తోలకంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పిల్లలకు వాహనాలు ఇవ్వడం తల్లిదండ్రులు చేసే నేరమని, రోడ్డు ప్రమాదాలకు గురైతే తల్లిదండ్రులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సరదా కాస్త విషాదమవుతుందని సూచించారు. అనేకచోట్ల మైనర్ల డ్రైవింగ్ రోడ్డు ప్రమాదాలు నమోదు అవుతూ చాల మంది పిల్లలు మృత్యువాత పడుతున్నారని, వికలాంగులుగా అవుతున్నారని గుర్తు చేశారు. తల్లిదండ్రులు, పిల్లల పట్ల శ్రద్ధగా ఉండాలని ఎట్టి పరిస్థితుల్లో వారికి వాహనాలు ఇవ్వకూడదని కోరారు. మండల వ్యాప్తంగా మైనర్ డ్రైవింగ్ పై ప్రతిరోజు తనిఖీలు నిర్వహిస్తామని ఎవరైనా మైనర్లు డ్రైవింగ్ చేస్తూ దొరికినట్లైతే అలాంటి వారిపై, ప్రోత్సహిస్తున్న వాహన యజమానిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.





### కన్నుల పండుగగా శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర

# స్వామి చక్రస్నానం

### భక్తులతో కళకళలాడిన ఆలయ ప్రాంగణం

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 27 (జనంసాక్షి):** మండలంలోని కనుముక్కుల గ్రామంలో శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి 23వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా చక్రస్నానం మహోత్సవం శాస్త్రోక్తంగా, భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. కార్యక్రమంలో భాగంగా స్వామివారికి నిత్య హోమం, పూర్ణాహుతి, బలిహరణం ఘనంగా నిర్వహించారు. అనంతరం పవిత్ర తీర్థంలో చక్రస్నానం నిర్వహించగా, భక్తులు హర్షధ్వానాలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడానికి పరిసర గ్రామాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చారు. తదనంతరం పుష్పయాగం, ధ్వజావరోహణం వైభవంగా నిర్వహించి బ్రహ్మోత్సవాలను ముగించారు. ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించగా, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల మధ్య ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్, మాజీ జడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు గట్టు పాండురంగారెడ్డి, ఉపాధ్యక్షులు కోట అజిత్ రెడ్డి, గౌరవ సలహాదారు భోగ చంద్రశేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ నూకల లింగస్వామి యాదవ్, ప్రధాన అర్చకులు చీకలమట్టి వంశీకృష్ణమాచార్యులు, సభ్యులు రంగ మధు గుప్తా, కోట భూపాల్ రెడ్డి, కోట సత్తిరెడ్డి, కట్కూరి శ్రీనివాస్ గౌడ్, వేణుగోపాల చారి, కోట మధుమోహన్ రెడ్డి, కోట రంగారెడ్డి, మంచాల నవీన్, మేకల తిరుమలేష్ యాదవ్, సిరిపంగి రాములు, పట్నం పారిజాత, కర్నాటి భార్గవి, దారెడ్డి ఐశ్వర్య, చుక్క మంజుల, ఆవుల మాధవి తదితరులు పాల్గొన్నారు.

## చండూరు మున్సిపాలిటీలో నిఘా లోపం

### సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజల డిమాండ్



**చండూరు, ఫిబ్రవరి 27 (జనంసాక్షి)** చండూరు పట్టణంలో పెరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలు, చోరీల నేపథ్యంలో సీ.సీ కెమెరాలను వెంటనే ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా పద్మావతి కాలనీలో ఇళ్లపై రాళ్లు విసిరిన ఘటన మరియు ఒక ఆటో డ్రైవర్ ఇంట్లో జరిగిన దొంగతనం వంటి సంఘటనలు పట్టణంలో భద్రతా లోపాన్ని ఎత్తిచూపుతున్నాయి. కీలక ప్రాంతాలలో నిఘా నీడ లేకపోవడంతో నిందితులను గుర్తించడం పోలీసులకు సవాలుగా మారింది. ఈ నేపథ్యంలో, అధికారులు స్పంది?ంచి పట్టణంలోని రహదారులు మరియు ప్రధాన కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని మున్సిపాలిటీ కార్యాలయం, పాఠశాలలు, మరియు రద్దీగా ఉండే ప్రాంతాలలో కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాలను అరికట్టవచ్చని, ప్రజలకు భద్రత కల్పించవచ్చని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అధికారుల త్వరితగతిన చర్యలు పట్టణ శాంతిభద్రతలను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయని వారు భావిస్తున్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రికి వీల్ చైర్లు బహుకరణ

## పూర్వ విద్యార్థుల సేవా గుణం

**కోదాడ, ఫిబ్రవరి 27( జనం సాక్షి):** ?కోదాడ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి మఠంపల్లి వివేకవర్ధని పాఠశాలకు చెందిన1996 పదవ తరగతి పూర్వ విద్యార్థులు తమ సేవా దృక్పథాన్ని చాటుకున్నారు.తమ ఆత్మీయ కలయిక వేడుకను పురస్కరించుకుని కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు స్ట్రక్చర్, 2 వీల్ చైర్లను బహుకరించారు. శుక్రవారం ఆసుపత్రి ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దశరథకు వీటిని అందజేశారు. ఈ సందర్భంగా సూపర్డెంట్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే నిరుపేద రోగులకు ఉపయోగపడతాయని, పూర్వ విద్యార్థుల చొరవ అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరసింహ, ఆసుపత్రి సిబ్బంది మరియు పూర్వ విద్యార్థులు పల్లె బాబు,రూబెన్, చలమారెడ్డి, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రియాలలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం







**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 27 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకంలో భాగంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని ఇంద్రియాల గ్రామంలో బండి కవిత పెద్ద మల్లేష్ గౌడ్ నూతన గృహాన్ని మండల పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, జిల్లా నాయకులు సామ మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు చింతల శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పానుగంటి లింగస్వామి, పవిరాల మహేందర్, దొడ్డి సుధాకర్, బర్మావత్ శ్రీకాంత్, బద్దం నర్సింహా, గుగులోత్ మైపాల్, బద్దం రాజేశ్వర్, కేతావత్ వీరయ్య, బీమగోని రాజారామ్, గుగులోత్ శ్రీహరి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇంజపురం జ్యోతి, తంతనపల్లి అలివేల, మొగిలి పాక అనీల్, దిరావత్ పరమేష్, ఎర్ర మహేందర్, పానుగంటి రమేష్, బందారపు రాజు, శివ తాడూరి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ భద్రతా వారోత్సవాల సందర్భంగా రక్తదాన శిబిరం





**చింతలపాలెం(జనంసాక్షి)** సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం లో 55వ జాతీయ భద్రతా వారోత్సవాల సందర్భంగా,ఫిబ్రవరి 27, 2026న అంజనీ పోర్ట్‌ల్యాండ్ సిమెంట్స్ లిమిటెడ్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహిం చడం జరిగింది.తలసేమియా రోగులకు మద్దతుగా ఈ శిబిరం నిర్వహించబడింది. తలసేమియా రోగులకు వారి మనుగడ మరి యు శ్రేయస్సు కోసం తరచుగా రక్తమార్పిడి అవసరం.ఈ ఉదాత్తమైన కార్యం యొక్క ప్రాముఖ్యతను పరిగణనలోకి తీసుకుని, అంజనీ సిమెంట్ మేనేజింగ్ డైరెక్టర్ యన్ వెంకట్ రాజు శిబిరాన్ని నిర్వహించడానికి తక్షణమే ఆమోదం తెలిపారు.కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడు తూ రక్తదానం మహోన్నతమైన సేవ అని, అందరూ పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఆయన పిలుపు మేరకు 67 మంది(అరవై ఏడు) ఉద్యోగులు స్వచ్ఛందంగా పాల్గొని తలసేమి యా రోగులకు రక్తదానం చేశారు.ఈ ఉదార ??సహకారం సాధారణ రక్తమార్పిడిపై ఆధారప డిన రోగుల జీవితాలను విస్తరించడంలో మరియు మెరుగుపరచడంలో సహాయపడు తుంది.కార్యక్రమం ముగింపులో,మేనేజింగ్ డైరెక్టర్ మానవతాదృక్పథంతో పాల్గొన్న వారందరికీ హృదయపూర్వ క ధన్యవాదాలు మరియు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

# జాతీయ రబ్బి పోటీల్లో కందిమళ్ల సాయి ప్రహర్షిని కాంస్య పతకం

- జాతీయ స్థాయిలో పతకం సాధించడం తమ కుటుంబానికే కాదు తమ గ్రామానికీ గర్వకారణం
- సాయి ప్రహర్షిని తల్లి దండ్రులు కందిమళ్ల ఉమా మహేశ్వర రావు- సరిత






**చింతకాని , ఫిబ్రవరి 27 (జనంసాక్షి):** చింతకాని మండలం చిన్నమండవ గ్రామానికి చెందిన కందిమళ్ల సాయి ప్రహర్షిని 9వ తరగతి తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల లో ఖమ్మం గర్ల్స్-1 చదవుతుంది తనతో పాటు మిగతా విద్యార్థినులు జాతీయ స్థాయి రబ్బి పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి, జిల్లాకు గౌరవాన్ని తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కాంస్య పతకాన్ని సాధించడం ప్రత్యేకంగా నిలిచింది. శారద ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ పాఠశాల విద్యార్థినులు ఇటీవల తమిళనాడు రాష్ట్రం చెన్నైలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన సౌత్ జోన్ ఇండియా ఉమెన్స్ రబ్బి లీగ్ పోటీల్లో పాల్గొన్నారు. అండర్-15 విభాగంలో జాతీయ స్థాయిలో మూడవ స్థానాన్ని సాధించి కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు. విజయంతో పాఠశాలకు చేరుకున్న విద్యార్థినులను ఉపాధ్యాయులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఖమ్మం జిల్లా రబ్బి అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సబ్ జూనియర్ బాలికల విభాగంలో మొత్తం 11 మంది క్రీడాకారిణులు ద్వితీయ స్థానాన్ని సాధించగా, అందులో కందిమళ్ల సాయి ప్రహర్షిని కూడా భాగస్వామిగా ఉండటం విశేషమైంది. ఈ సందర్భంగా సాయి ప్రహర్షిని తల్లిదండ్రులు మాట్లాడుతూ ? చిన్నప్పటి నుంచే ఆమెకు క్రీడలపై ఆసక్తి ఉందని, చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని కృషి చేస్తూ ఈ స్థాయికి చేరుకుందని ఆనందం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో పతకం సాధించడం తమ కుటుంబానికే కాదు, తమ గ్రామానికీ గర్వకారణమని తెలిపారు. గ్రామీణ ప్రాంత బాలికలు జాతీయ స్థాయిలో రాణించడం ద్వారా తమ సత్తా చాటారని, ఇది భవిష్యత్తులో మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీ.ఈ.టి ప్రేమారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి విద్యార్థినులను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్, జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ శ్రీమతి ఎజె అరుణకుమారి, విజిలెన్స్ అధికారి కె. సీతారాములు శుభాకాంక్షలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో పంచాయతీ కార్యదర్శి మృతి

### శోకసముద్రంలో కుటుంబసభ్యులు



**కనగల్, ఫిబ్రవరి 27 (జనంసాక్షి)** ఉద్యోగ నిర్వహణలో భాగంగా నల్లగొండ పట్టణము నుంచి తనవిధుల నిర్వహణ కోసం పులిమామిడి గ్రామపంచాయితీకి బైక్ పై వెళుతున్న పంచాయతీ కార్యదర్శి ఆవుల మోహన్ రావు ను ఎస్ లింగోటం స్టేజి సమీపంలో హాలియా నుంచి నల్లగొండకు వస్తున్న టాటా ఏసీ వాహనం అదుపుతప్పి ప్రమాదవశాత్తు ఎదురుగా వచ్చి బైకు ని ఢీ కొట్టడంతో మోహన్ రావు అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మోహన్ రావు ది సొంత గ్రామం అనుముల మండలం మారపెల్లి అయినప్పటికీ పిల్లల చదువుల కోసం నల్లగొండ కేంద్రంలో నివాసం ఉంటూ ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. ఉద్యోగానికి వెళుతున్నానని ఇంట్లో చెప్పి కానరాని అనంత లోకాలకు వెళ్లడంతో కుటుంబ సభ్యులు దుక్క సాగరంలో మునిగారు. ప్రమాద స్థలానికి చేరుకున్న స్థానిక ఎస్సై రాజీవ్ రెడ్డి సంఘటన వివరాలను సేకరించి మృతుడి కుటుంబ సభ్యులకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలియజేశారు.

## పార్థహ దేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



హాలియా ఫిబ్రవరి 27 జనంసాక్షి హాలియా మున్సిపాలిటీ అనుముల పదో వార్డుకు చెందిన ఆవుల ఆంజనేయులు. శుక్రవారం నాడు బ్రెయిన్ స్ట్రోక్ తో మరణం చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు పిల్లి ఆంజనేయులు. రంజిత పార్థవ దేవాన్ని సందర్శించి పూలమాలవేసి నివాలళ్ళలు అర్పించారు.

## వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ లెజెండ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**హుజూర్ నగర్, (జనంసాక్షి):** వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ లెజెండ్ ఆధ్వర్యంలో పట్టణం లోని వెచ్చాశ్యామల మాధవరావు రైస్ షాపు ఎదుట చలివేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించామని వాసవి క్లబ్ జోనల్ చైర్మన్ కరాలపాటి పాపారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు వీరవెల్లి వెంకటేశ్వర్లు (కొండలు), ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటేశ్వర్లు, కోశాధికారి కాకంగి నరసింహారావు, వాసవి వనిత క్లబ్ లెజెండ్ జోనల్ చైర్మన్ పోలిశెట్టి ఝాన్సీ రాణి వెంకటేశ్వర్లు, రాజ్యలక్ష్మి, ఆరేటి వెంకట లక్ష్మి, వాసవి క్లబ్ సభ్యులు కుమారి సమత, అనూష, అపర్ణ, ధనలక్ష్మి, శేషకుమారి, గీతా రాణి, కీర్తన, పారేపల్లి నరసింహ రావు, పారేపల్లి సత్యనారాయణ, చారి వెంకటేశ్వరరావు, కందిబండ నరసింహారావు, మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.





## ఆత్మరక్షణ కు కరాటే దోహదపడుతుంది

### లయన్స్ క్లబ్ అధ్యక్షులు, పాలవరపు సంతోష్

**తుంగతుర్తి ఫిబ్రవరి 27 (జనంసాక్షి)** ప్రతి ఒక్కరూ ఆత్మ రక్షణకు కరాటే నేర్చుకోవాలని లైన్స్ క్లబ్ అధ్యక్షుడు పాలవరపు సంతోష్ అన్నారు, శుక్రవారం మండల కేంద్రంలో కరాటేల్లో శిక్షణ పొంది పూర్తిస్థాయిలో ఉత్తీర్ణులైన వారికి కరాటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉత్తీర్ణులైన వారికి ప్రశంసా పత్రం, బెల్టుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో భద్రత ఎంతో ముఖ్యమైన అంశంగా మారిందనీ ముఖ్యంగా మహిళలు, విద్యార్థి నులు ఆత్మరక్షణపై అవగాహన కలిగి ఉండటం అవసరమని అన్నారు, కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ శిక్షణలు యువతకు ఎంతో ఉపయోగకరంగా మారుతున్నాయ న్నారు. కరాటే ద్వారా శారీరక దృఢత్వం మాత్రమే కాకుండా, మానసిక ధైర్యం, ఆత్మవిశ్వాసం కూడా పెరుగుతా యన్నారు. ప్రమాదకర పరిస్థితుల్లో తక్షణ నిర్ణయాలు తీసుకోవడంలో ఇది సహాయపడుతుందనీ, పాఠశాలలు, కళాశాలల్లో కరాటే శిక్షణ తరగతులు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు ఆత్మరక్షణపై అవగాహన పెరుగుతోందన్నారు. శిక్షకురాలు బొంకూరి అరుణ మాట్లాడుతూ మహిళలు యువకులు, యువతులు, విద్యార్థినిలు స్వీయ రక్షణ కోసం తప్పనిసరిగా కరాటే నేర్చుకోవాలని అన్నారు, తమను తాము ఎలా రక్షించుకొని ప్రతిదాడి చేయడం ప్రత్యేకమైన స్వీయ రక్షణ శిక్షణ ఇవ్వడం ద్వారా వారికి వివరిస్తున్నామని అన్నారు, కరాటే నేర్చుకోవడం అంటే కేవలం పోరాటం కాదు, క్రమశిక్షణ, సహనం, ధైర్యం అలవరచుకోవడం అని పేర్కొన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను కరాటే తరగతులకు పంపించడం పై ఆసక్తి చూపుతున్నారన్నారు. సమాజంలో భద్రతతో పాటు వ్యక్తిత్వ వికాసానికి కరాటే ముఖ్య పాత్ర పోషిస్తోందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదనీ పలువురు తెలిపారు. అనంతరం విశ్రాంత ఉపాధ్యాయులు, తెలంగాణ మలిదశ ఉద్యమకారులు ఓరుగంటి సత్యనారాయణ జ్ఞాపకార్థం విద్యార్థులకు ఆయన కుమారుడు ఓరుగంటి శ్రీనివాస్ ఫీల్డ్ లో స్పాక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సుమన్ షాట్ ఖాన్ కరాటే ఫౌండేషన్ భాస్కర్ సైదులు, లయన్స్ క్లబ్, సభ్యులు సంజీవ, ఎనగందుల గిరి, ఉపేందర్, వెంకన్న, బొంకూరి మధు, కృష్ణవేణి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్,కౌన్సిలర్లకు సన్మానం




**నేరేడుచర్ల (జనంసాక్షి) :** లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లకు,క్లబ్ ప్రధాన కార్యదర్శి షేక్ యూసుఫ్ అధ్యక్షతన ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి, మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ సేవలు అత్యంత ప్రశంసనీయం అని, ఎన్నో సంవత్సరాలుగా సమాజ సేవలో ముందుండి అవసరమైన వారికి సహాయ సహకారాలు అందిస్తున్న సంస్థగా లయన్స్ క్లబ్ గుర్తింపు పొందిందని అన్నారు. తమను సన్మానించినందుకు లయన్స్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, గుగులోతు రవి నాయక్,యారవ లక్ష్మి శ్రీను,కొణతం మంజుల చిన్న వెంకటరెడ్డి,నన్నెపంగ శ్రీనివాస్,వాస జ్యోతి, తాళ్ల లావణ్య సురేష్ రెడ్డి, ఇంజమూరి శ్రీకాంత్,ఇంజమూరి వెంకటమ్మ,షాహిన్ హుస్సేన్, అబ్దుల్ కలీమ్ బొలిశెట్టి లక్ష్మయ్య,ఆరూరి విజయలక్ష్మి నాగేశ్వరరావు, గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు, డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మధు, చల్లా ప్రభాకర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి క్లబ్ సభ్యులు సూరిబాబు, మూలగుండ్ల వెంకటరెడ్డి, చిలకరాజు శీను, లాయర్ విశ్వనాథం, కందిబండ శ్రీనివాస్, కొనతం ఆదిరెడ్డి, శంకరాచారి, బాల వెంకటేశ్వర్లు, శావయ్య,నీలా శ్రీనివాస్,గుండా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు



**మునగాల(జనంసాక్షి):** మండల పరిధిలోని ముకుందాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థులకు తమదైన శైలిలో పాఠాలు బోధించారు. చిన్నారుల వివిధ వేషధారణలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలకు గ్రామ సర్పంచ్ కొల్లాపూరి రాములమ్మ, ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ మైనం శోభన్ బాబు, ముకుందాపురం పీహెచ్ సీ డాక్టర్ పూజముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తూరి బిక్షం, ఉపాధ్యాయులు శ్రీరాం నాగార్జున, పి.వీరస్వామి, జె వెంకటేశ్వర్లు, సీఆర్పీ కె.కోటేశ్వరరావు, ఎం.వెంకన్న, సిబ్బంది పి.రవి, అంగన్వాడీ టీచర్ రమణ, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# లోకల్ లారీ వారికి తగిన న్యాయం చేయండి

**మేళ్లచెరువు (జనంసాక్షి):**
మండలంలోని మేళ్లచెరువు గ్రామంలో గల మై హోమ్ సిమెంట్స్ లో లోకల్ లారీ వారికి మై హోమ్ సిమెంట్ యాజమాన్యం తగిన న్యాయం చేయాలని లోకల్ లారీ వారు డిమాండ్ చేస్తున్నారు.శ్రీరామ్ లాజిస్టిక్స్ ట్రాన్స్పోర్ట్ వల్ల మాకు డిఓ లు ఇవ్వటం లేదు శుక్రవారం మై హోమ్ సిమెంట్స్ గేటు వద్ద పెట్రోల్ క్యాన్ తో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రాన్స్పోర్ట్ వ్యవస్థ వచ్చేసి ఒక్కొక్కరు 10 బండ్లు తెచ్చుకుంటున్నారు. మళ్లీ సిమెంట్స్ లో జాబులు చేసుకుంటున్నారు. తమకు ఒక్కొక్కరికి 1, 2 లారీలు ఉన్నాయి. ఫైనాన్స్ వారు మా బండ్లు తీసుకెళ్లి మాపై ఒత్తిడి చేస్తున్నారు. మా స్థలాలు, పొలాలు కంపెనీకి ఇచ్చాం. బ్యాంకులు కూడా సహకరించటం లేదు. ఇలా అయితే మా కుటుంబాలు జీవనం గడిపేది ఎలా, మాకు డివోలు ఇప్పిచ్చి తగిన న్యాయం చేయాలని మై హోమ్ సిమెంట్ యాజమాన్యాన్ని కోరుతున్నాం.

## ఉపవాస దీక్షలు ఫలించాలి



సూర్యాపేట (జనంసాక్షి): పవిత్రమైన రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలను ఆచరించడం అభినందనీయమని సూర్యాపేట మున్సిపాలిటీ 7వ వార్డు కౌన్సిలర్ ఈద ప్రవీణ్ అన్నారు.శుక్రవారం ఆ వార్డులోని బిలాల్ మసీద్ లో ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు.ముస్లిం సోదరుల ఉపవాస దీక్షలు ఫలించాలని,వారు అనుకున్న కోరికలు నెరవేరాలని ఆ అల్లాను వేడుకుంటున్నట్లు తెలిపారు.అనంతరం ఇఫ్తార్ విందును ప్రారంభించి ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మౌన్ సాబ్ హుస్సేన్, దైద కృష్ణ, గౌస్, దేశ గాని శ్రీను, మీసాల వెంకన్న, పిడమర్తి కళ్యాణ్, జానపాటి నరీ, సతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



**అన్నపురెడ్డిపల్లి ఫిబ్రవరి 27 (జనంసాక్షి)**
అన్నపురెడ్డిపల్లిలో మన కేంద్రంలో వేంచేసి ఉన్న శ్రీబాలాజీ వేంకటేశ్వరస్వామి భక్తుల పాలిట కొంగుబంగారంగా విరాజిల్లుతున్నాడు. కోర్కెలు తీర్చే స్వామిగా భక్తులు విశ్వసిస్తుంటారు. ప్రతి సంవత్సరం ఫాల్గుణ పౌర్ణమి సందర్భంగా శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తుంటారు. ఈ క్రమంలో ఈనెల 28నుంచి 05వరకు ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. 02 వ తేదీ రాత్రి 10 గంటలకు స్వామివారి కల్యాణోత్సవం జరగ నుంది. 17న శృంగార డోలోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయి.

**చారిత్రక నేపథ్యం ఇలా ఉన్నాయి**
కాకతీయుల సామ్రాజ్యంలో అన్నపురెడ్డిపల్లి అనే సేనాని ఈ ప్రాంతానికి వచ్చినట్లు శాసనాల ద్వారా తెలుస్తోంది. ఆ పేరుతోనే గ్రామానికి అన్నపురెడ్డిపల్లి అని నామకరణం జరగగా. ఆయన ఇక్కడ చిన్న గుడి నిర్మించారు. అంతేకాక ఈ ప్రాంతంలో.రాముడు చెరువు, నల్లచెరువును కూడా నిర్మాణం చేశారు. అనంతరం ఈ ప్రాంతానికి వచ్చిన కళ్లూరి వెంకటప్పయ్య మాత్యులు 1870 ప్రాంతంలో గుడిని విస్తరింపజేసినట్లు తెలుస్తోంది. 1969లో ఈ ఆలయం దేవాదాయ శాఖ పరిధిలోకి వెళ్లింది. 1974లో అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ఆధ్వర్యంలో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేశారు. నైజాం నవాబు కాలంలోనే అప్పటి నవాబు మీర్ మహబూబ్ అలీఖాన్ వేంకటేశ్వరస్వామి ఆలయా నికి వేలాది ఎకరాల భూమిని అగ్రహారంగా ఇచ్చినట్లు సమాచారం. అందులో ప్రస్తుతం 2,300 ఎకరాల భూములు స్వామివారికి ఉన్నాయి.అన్ని ఏర్పాట్లు చేశాం. స్వామివారి బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర నలువైపుల నుంచీ వేలాది మంది భక్తులు వస్తారు. వారి సౌక ర్యార్థం1. సత్తుపల్లి నుండి కిష్టారం మీదుగా అన్నపురెడ్డిపల్ల కొత్తగూడెం నుండి అబ్బుగూడెం మీదుగా అన్నపురెడ్డిపల్లి కొత్తగూడెం నుండి ఎర్రగుంట మీదుగా అన్నపురెడ్డిపల్లి సత్తుపల్లి నుండి బుగ్గపాడు మీదుగా అన్నపురెడ్డిపల్లి. అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. చలవ పందిళ్లు వేయించాం. భక్తుల డిపోల నుంచి ఆర్టీసీ బస్సు సర్వీసులు నడుస్తాయి అని తేలిపారు.

## రాంరెడ్డిపల్లి అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన



**మర్రిగూడ, ఫిబ్రవరి 28 (జనంసాక్షి)** మర్రిగూడ మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శుక్రవారం పూజలు నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ లపంగి నర్సింహా, ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చిన్నారులకు,గర్భిణులకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా ఈ నూతన భవనాన్ని ఉపాధి హామీ పథకం (నిధుల నుంచి సుమారు 12 లక్షల రూపాయల వ్యయంతో ఈ భవనాన్ని నిర్మిస్తున్నామని అన్నారు.సొంత భవనం అందుబాటులోకి రావడం ద్వారా అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణ మరింత సులభతరం కావడమే కాకుండా, చిన్నారులకు ఆహ్లాదకరమైన వాతావరణం లభిస్తుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్,ఉప సర్పంచ్ పొగాకు పెద్ద సైదులు, ఐసీడీఎస్ సూపర్వైజర్ యశోద, అంగన్వాడి టీచర్ రంగినేని శారద, పంచాయతీ కార్యదర్శి నజీర, వెన్నమనేని సుధాకర్ రావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కారింగు నర్సింహా,మాజీ ఎంపీపీ పాముల యాదయ్య, మాజీ సర్పంచ్ నక్క వెంకటయ్య,వార్డు మెంబర్లు లపంగి మహేందర్, ఎరుకల నిరంజన్,కొత్త లింగస్వామి,వల్లపు హైమా భాస్కర్,భీమనగోని మల్లమ్మ యాదయ్య,పంతులు ఉప్పు శివకోటి,బండి హనుమంతు,రావుల రాములు, సిరుపంగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనుల లో నాణ్యత పాటించాలి.. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ (ఫిబ్రవరి 27):జనంసాక్షి**
రోడ్డు విస్తరణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు శుక్రవారం నాడు సాగర్ రోడ్డులో ప్రధాన రహదారి మధ్యలో నిర్మిస్తున్నటువంటి డివైడర్ పనులను ఆయన పరిశీలించి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా, ప్రజలు ఎలాంటి ఇబ్బంది పడకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అన్నారు. ఆయన వెంట స్థానిక పట్టణ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



## 5ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ నమోదు చేసిన నూతనకల్ ఎస్సై నాగరాజు

**నూతనకల్ ఫిబ్రవరి 27( జనంసాక్షి)**
నూతనకల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సూర్యాపేట జిల్లా ఎస్పీ సూచనల మేరకు ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఎస్సై నాగరాజు తెలియజేశారు ఘటన వివరాలు బాధితురాలు శాంత, తన భర్త సామ్యనుండి దాడికి గురైనట్లు పోలీసులకు ఫోన్ ద్వారా తెలిపారు అని. దీంతో నూతనకల్ ఎస్సై నాగరాజు సూర్యాపేట గవర్నమెంట్ హాస్పిటల్‌కు వెళ్లి, ఫిర్యాదురాలి నుండి దరఖాస్తు స్వీకరించారు. అక్కడే ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ నమోదు చేసి, బాధితురాలికి ఎఫ్ఐఆర్ కాపీని అందించారు. ఈ చర్య ద్వారా పోలీసులు బాధిత మహిళలకు త్వరిత న్యాయం అందించేందుకు కట్టుబడి ఉన్నారని స్పష్టమవుతోంది పలువురు అభినందిస్తున్నారు.

# పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని ఉస్మానియా మసీదులో ఇఫ్తార్ విందు

హుజూర్ నగర్, (జనంసాక్షి):
పట్టణంలోని ఉస్మానియా మస్జిద్ వక్ఫ్ ప్రాంగణంలో పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం ముస్లిం సోదరులకు స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బండి మోహన్ బాబు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా ముస్లింలకు ఖర్జూర పండ్లు తినిపించి వారి ఉపవాస దీక్షలను విరమింపజేశారు. ఈ సందర్భంగా ఎస్సై బండి మోహన్ బాబు మాట్లాడుతూ ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకలని, హిందూ ముస్లింలు అన్నదమ్ముల వలె కలిసిమెలిసి జీవించినప్పుడే సమాజం సంతోషంగా ఉంటుందని అన్నారు. భారతదేశం గంగా జమున తహజీబ్‌కు నిలువుటద్దం. ప్రతి ఒక్కరూ తమ మతాన్ని గౌరవించుకుంటూనే, ఇతర మతాలను కూడా గౌరవించాలి. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలి” అని ఆయన



పిలుపునిచ్చారు. పోలీస్ శాఖ తరపున ప్రేమపూర్వక ఆతిథ్యం అందించిన ఎస్సై కి ముస్లిం పెద్దలు అభినందించారు. ముస్లిం సంప్రదాయం ప్రకారం ఆయనకు రుమాల్, టోపీలతో ఘనంగా సన్మానం చేసి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా మస్జిద్ కమిటీ వక్ఫ్ మాజీ అధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ, షేక్ బాజీ ఉల్లా, మాజీ కార్యదర్శి సయ్యద్ రఫీ, ఎండి అజీజ్ పాషా, షేక్ సైదా, ఎండి షఫీ, షేక్ మజీద్, షేక్ జానీ పాషా, నయీమ్, షేక్ అలీ, కానిస్టేబుల్ షేక్ అలీమ్ మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం మైనార్టీలు, పాల్గొన్నారు.

### శ్రీ భూ, నీలాదేవి సమేత శ్రీ చెన్నకే శవస్వామి వారి కళ్యాణానికి

# ముస్తాబైన ఆలయం

- స్వామివారి కల్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరిన కార్య నిర్వాహణాధికారి చుండూరు రామకోటేశ్వరరావు

**చింతకాని , ఫిబ్రవరి 27 (జనంసాక్షి)**
చింతకాని మండల కేంద్రంలోని చెన్నకేశవస్వామి దేవాలయంలో శ్రీ భూ, నీలాదేవి సమేత శ్రీ చెన్నకే శవస్వామి వారి కళ్యాణం శుక్రవారం రాత్రి 8 గంటలకు జరగనుంది. కళ్యాణ మహోత్సవ కార్య క్రమానికి దేవాలయ అధికారులు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ఆలయంలో చెన్నకేశవస్వామి కల్యాణ మహోత్సవ కార్యక్రమాలు గురువారం నుంచి ప్రారంభవం అయినవి ఆరు రోజుల పాటు జరుగుతాయని ఆలయ కార్యనిర్వా హణాధికారి చుండూరు రామకోటేశ్వరరావు తెలి పారు.





గురువారం సాయంత్రం తొళక్కం ప్రారం భం, నాలాయిరం, దివ్యప్రబంధం, అధ్యయనో త్సవం, శుక్రవారం ఉదయం సుప్రభాతసేవ, ప్రాబోధిక ఆరాధన, తిరువాయిముజి సేవాకాలం, సాయంత్రం విష్ణు సహస్రనామాలు, పారాయణం, దివ్యప్రబంధ సేవాకాలం, శనివారం ఉదయం ప్రబంధ పారాయణం, సంబాఆళ్వార్లు, పదమప దోత్సవం, బ్రహ్మోత్సవ ప్రారంభ అంకురార్పణ, ఆదివారం మూర్తి కుంభస్థాపన, అగ్ని ప్రతిస్థా పన, మూలమంత్ర హోమం, ధ్వజారోహణం, గరు డముద్ద, చతుస్థాన అర్చనలు, దేవత ఆహ్వానం, బలిహారణ, సోమవార ఉదయం స్వామివారికి సుప్రభాతసేవ, ఎదుర్కోళ్ల ఉత్సవం అనంతరం రాత్రి 8 గంటలకు స్వామివారి కల్యాణాన్ని వేదపండితులు అత్యంత వైభవంగా నిర్వహించను న్నారు. అనంతరం ఆలయంలో అన్నదాన కార్యక్ర మాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.
చతుస్థాన అర్చనలు, బలిహారణ, మహా పూర్ణా హుతి, ద్వాదశ సేవలతో చెన్నకేశవస్వామి కల్యాణ మహోత్సవాలు ముగియనున్నాయి. స్వామివారి కల్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ చైర్మన్ యండపల్లి శ్రీనివాసరావు , పాలకవర్గ సభ్యులు ,కార్యనిర్వాహణాధికారి చుండూరు రామకోటేశ్వరరావు,అర్చకులు ఫణ ిహారం శ్రీనివాసాచార్యులు, జూనియర్ అసిస్టెంట్ సిద్దెల నాగరాజు, ఆలయ సిబ్బంది కోరారు

**ఉత్సవ కమిటీ నియామకం..**
శ్రీచెన్నకేశవ స్వామి దేవస్థాన పాలకమండలి గడువు ముగియడంతో నూతన పాలక మండలి ఏర్పాటుచేయకపోవడంతో ప్రభుత్వం బ్రహ్మో త్సవాల కోసం ఉత్సవ కమిటీని నియమించింది. ఉత్సవ కమిటీ సభ్యులు గా గత చైర్మన్ యండపల్లి శ్రీనివాసరావు, కొమ్మిన్ని రామా రావు, పెద్దగొండ్ల వెంకటనారాయణ, కొడవకంటి రాంబాబు, తూము భిక్షం, పగిడిపల్లి నవత, బండి తిరపయ్య లను నియమించింది.



## కౌన్సిలర్ చొరవతో బోరు ఏర్పాటు

### కృతజ్ఞతలు తెలియజేసిన ప్రజలు

**ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 27(జనంసాక్షి)**
ఈనెల 17న కమిషనర్ కు ఏదులాపురం మున్సిపాలిటీ 32వ వార్డులోని స్మశాన వాటిక లోని సమస్యలపై ఆ కౌన్సిలర్ మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు మున్సిపాలిటీ నుంచి శుక్రవారం నూతన మంచి నీటి బోరును ఏర్పాటు చేశారు. తొలుత కౌన్సిలర్ మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 28వ వార్డు కౌన్సిలర్ దండి రంగారావు, సిపిఐ మున్సిపాలిటీ నాయకులు వెన్న భాస్కర్, మామిడి శంకర్ రెడ్డి, ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు గణపరపు ఉపేందర్, యువజన సంఘం సభ్యులు ఏర్పుల లింగయ్య, మామిడాల కిరణ్, రెడ్డి బోయిన వెంకటేష్, దొంతగాని ఉపేందర్, మొగిలి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న జిపి కార్యదర్శికి సన్మానం



**చంద్రుగొండ,ఫిబ్రవరి 27( జనం సాక్షి ):**
చంద్రుగొండ మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి గా పనిచేసిన రాజేందర్ పెద్దపల్లి జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా చంద్రుగొండ పంచాయతీ సర్పంచ్ ఇస్లావత్తు రుక్మిణి పాలకవర్గ సభ్యులు పంచాయతీ కార్యాలయంలో ఆయనకు ఘన సన్మానం చేశారు. ఆయన పంచాయతీలో చేసిన సేవలను కొనియాడారు. అదేవిధంగా నూతనంగా గ్రామ సెక్రెటరీగా పదివి బాధ్యతలు చేపట్టిన ఎల్ ప్రశాంతును సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన రాజేందర్ మాట్లాడుతూ సందర్భంగా సహకరించిన అధికారులకు అధికారులకు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అంతటి రామకృష్ణ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మలపల్లి సురేష్ నాయకులు సారేపల్లి శేఖర్ నిమ్మగడ్డ శీను పుల్లయ్య చిన్నంశెట్టి మహేష్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు నరుకుల్ల సత్యనారాయణ చీదల్ల పవన్ పంచాయతీ గుమస్తా సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించి అత్యధిక మార్కులు సంపాదించాలి

- పెన్నులు ఫ్యాడ్లు పంచిన పివిఆర్ యూత్
- ఫస్ట్ క్లాస్ సాధించిన విద్యార్థులకు 10,000 బహుమానం
- ఆనందంలో పలువురు అధికారులు



**అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 27( జనంసాక్షి)**
అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు స్థానిక యూత్ యువత మరో ప్రత్యుత్సాహాన్ని అందించారు, నిరక్షరాస్యత ఎవరు గురు కాకూడదన్న లక్ష్యంతోనే పాటల పోటీలోనే కాదు చదువులకు కూడా బహుమతులు అందజేసే క్రమాన్ని అనపరెడ్డిపల్లి మండల కేంద్రంలో పర్సా వెంకట్ యూత్ పునః ప్రారంభించారు. ఎంతో కీలకమైన పదవ తరగతి పరీక్షలు రాసేందుకు సిద్ధమైన పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు పర్స వెంకట్ యూత్ ప్రతి ఒక విద్యార్థికి క్రమం తప్పకుండా పరీక్షల సమయంలో కీలక అవసరమైన పెన్నులు, ప్యాడ్లు, స్కేల్ లాంటి ఇతర ఇతర ముఖ్యమైన వస్తువులను విద్యార్థులకు అందజేశారు, పర్సా వెంకట్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థులకి 10వ తరగతి ఎంతో కీలకమని ఉన్నతపై స్థాయి చదువులకు వెళ్లి విద్యను అభ్యసించాలంటే పదవ తరగతిలో మంచి మార్కులు సంపాదించాలని, అనంతరం పదవ తరగతి మార్కులు లిస్టు విద్యార్థుల భవిష్యత్తు తీరును ప్రతివరణిస్తుందని తెలియజేశారు. అన్నపురెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అత్యధిక మార్కులు సంపాదించిన విద్యార్థులకు పదివేల రూపాయలను ప్రత్యేక బహుమతిగా తన తరఫున అందజేస్తానని విద్యార్థులకు తెలియజేశారు,ఎస్సై విజయసింహా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించి అత్యధిక మార్కులు సంపాదించి ప్రతి ఒక్కరు గుర్తింపు సాధించాలని ప్రతిఘటనగా వచ్చే మార్కులే విద్యార్థి తల్లిదండ్రులకు పేరును తెచ్చి పెడతాయని ప్రశంసించారు. అన్నపురెడ్డిపల్లి ఎంఈఓ ఆనంద్ కుమార్ ప్రత్యేకంగా విద్యార్థులకు ముఖ్యమైన వస్తువులు పంపిణీ కార్యక్రమానికి హాజరై ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రతి ఒక్కరు మెరుగైన మార్కులు సంపాదించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేరును ఉన్నత శిఖరాలపై ఉన్నత పాఠశాల పేరును రూపుదాల్చాల ఇని విద్యార్థులను కోరారు, పెన్నులు పంపిణీ కార్యక్రమంలో ఎంపీడీవో మహాలక్ష్మి పాల్గొని స్థానిక ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్లు లాంటి ఇతర ఇతర ముఖ్యమైన పరికరాలు అందజేయటం సంతోషకరంగా ఉందని, మార్చి నెలలో ప్రారంభమయ్యే 10వ తరగతి పరీక్షలకు ప్రతి ఒక్కరూ కచ్చితంగా హాజరై మంచి మార్కులు సాధించాలని అభినందించారు. హెడ్ మాస్టర్ ఆంగోతు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మా విద్యార్థులకు కాంగ్రెస్ నాయకులు, జిల్లా పరిషత్, స్థానిక పరసా వెంకట్ యూత్ అధ్యక్షుడు శివాలయం వైస్ చైర్మన్ గుజ్జ పూర్ణ సమక్షంలో విద్యార్థులను అభినందించడం సంతోషకరంగా ఉందని, విద్యార్థుల ప్రతిభకు స్థానిక పర్సా వెంకట్ యూత్ అండగా ఉండటం విశేషంగా ఉందని ప్రతి ఒక్కరికి ఇలాంటి సహాయాలు చేస్తూ ముందుకు సాగాలని హెడ్ మాస్టర్ అభినందించారు.
అనంతరం అన్నపురెడ్డిపల్లి ఎస్సై విజయసింహారెడ్డిని పివిఆర్ యూత్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో. ఎంఈఓ ఆనంద్ కుమార్, ఎంపీడీవో మహాలక్ష్మి, సబ్ ఇన్స్పెక్టర్ విజయ సింహారెడ్డి, జడ్పీహెచ్ఎస్,హెడ్ మాస్టర్ అంగోతు వెంకటేశ్వరావు, బిసి . వెల్ఫేర్ స్పెషల్ ఆఫీసర్. ఎస్.కె . బురాన్, మాజీ సర్పంచ్ బోడ పద్మ, శివాలయం వైస్ చైర్మన్ గుజ్జా పూర్ణ, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు చల్ల వెంకట్రావు,మండల కాంగ్రెస్ నాయకులు బొల్లికొండ సత్యం,పర్స రాము, ఇనప నూరి జమలయ్య, గుగులోత్ సాయి రామ్, లకావత్ రాజు, బాలసాని శ్రీను.. చింతం నరసింహ రావు, చల్ల వెంకటరావు, పోతుగంటి రాంబాబు, మరకాల లక్ష్మారెడ్డి, ఎం లాలు భూక్యా నాగరాజు,గోదా వెంకటేశ్వర్లు, సిద్దెల వెంకరేశ్వర్లు, బడుగు ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.



## భద్రాచలానికి పాదయాత్రగా మహిళలు



**అన్నపురెడ్డిపల్లి ఫిబ్రవరి 27 (జనంసాక్షి)**
అన్నపురెడ్డిపల్లి గ్రామంలోని మెయిన్ రోడ్, చిరునగర్ మహిళలు శుక్రవారం భద్రాచలం శ్రీ సీతరాములవారి దర్శనార్థం పాదయాత్రగా బయలుదేరారు . హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మారగాని శ్రీనివాసరావు పాదయాత్రను ప్రారంభించారు. మహిళలు మార్గమధ్యంలో ఇబ్బందులు పడకుండా ఎమ్మెస్సార్ యూత్ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాదయాత్ర వారికి స్వామివారి దర్శనం, అన్న ప్రసాదం కొరకు అన్ని ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్సార్ యూత్, హరిహర పౌండేషన్ మహిళా సభ్యులు తదితరులు ఉన్నారు.

# వేద గాయత్రీ దేవి ఆలయంలో ఘనంగా అభిషేకం ప్రత్యేక పూజలు






**మణుగూరు, ఫిబ్రవరి 27 (జనంసాక్షి):** వేద గాయత్రి దేవి 18వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ శ్రీ శ్రీ పంచముఖ వేద గాయత్రి దేవి ఆలయంలో ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మణుగూరు మండలం గుట్ట మల్లారంలోని కొలువై ఉన్న గాయత్రి అమ్మవారు వార్షికోత్సవాలను శుక్రవారం పట్టణ ప్రముఖులు అధికారులు,భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అక్కినేపల్లి ప్రదీప్ శాస్త్రి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు, వేద మంత్రోచ్ఛారణలతో ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా కన్నుల పండుగగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి గాయత్రి దేవిని దర్శించుకుని ప్రత్యేక అర్చనలు చేశారు.వార్షికోత్సవంలో భాగంగా మణుగూరు తహసిల్దార్ అద్దంకి నరేష్ లాస్య దంపతుల చే గాయత్రి మంత్ర జపం, నవాహ్నిక పూజలు, పాలు పెరుగు నెయ్యి తేనే పంచదార ద్రవ్యాలతో అమ్మవారికి అభిషేక కార్యక్రమాలను వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమానికి మణుగూరు తహసిల్దార్ అద్దంకి నరేష్, స్థానిక ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు, పట్టణ ప్రముఖులు వ్యాపారవేత్తలు భక్తులు, మహిళలు హాజరై ఉత్సవాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా దయానిధి అక్కినేపల్లి వసంతాచార్యులు మాట్లాడుతూ...గాయత్రి దేవి హిందూ ధర్మంలో అత్యంత పవిత్రమైన దేవతగా భావించబడుతుంది. ఆమెను వేదమాతగా, సర్వవిద్యలకు ఆదిశక్తిగా కీర్తిస్తారు. గాయత్రి మంత్రం ద్వారా జ్ఞానం, వివేకం, ఆత్మశుద్ధి లభిస్తాయని త్రిమూర్తుల శక్తి స్వరూపంగా (బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల శక్తి) గాయత్రి దేవిని ఆరాధిస్తారు. ఆమె ఉపాసన మనస్సుకు ప్రశాంతతను, జీవితానికి దిశానిర్దేశాన్ని ఇస్తుందని అన్నారు. నేడు శనివారం శివపార్వతుల శాంతి కళ్యాణం నిర్వహించబడుతుంది ఈ కార్యక్రమానికి పట్టణ ప్రముఖులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్న విజయవంతం చేయాలని కోరారు. వేద గాయత్రి పీఠం వద్ద ప్రతిరోజు యోగా ధ్యానం ఆధ్యాత్మికతతో పాటు సామాజిక సేవకు ప్రాధాన్యతనిస్తూ, ఈ వార్షికోత్సవం సందర్భంగా పేదలకు సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించడం విశేషం. వేద గాయత్రి దేవి కృపతో ప్రజలందరికీ శాంతి, సుఖసంతోషాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**అన్నపరెడ్డిపల్లి ఫిబ్రవరి ( జనంసాక్షి )**
వార్డు సభ్యులు ప్రజా సమస్యల పరిష్కానికి కృషి చేయాలని అన్నపురెడ్డిపల్లి ఎంపీడీఓ మహాలక్ష్మి అన్నారు. గత ఐదు రోజులుగా అన్నపురెడ్డిపల్లి రైతు వేదికలో కొనసాగుతున్న గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా ఎంపిడివో మహాలక్ష్మి మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి, పారదర్శక పరిపాలన, పంచాయతీ రాజ్ వ్యవస్థలపై వార్డు సభ్యులకు శిక్షణ ద్వారా అవగాహన కల్పించినట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందించడం, నిధుల వినియోగం, ప్రజా సమస్యల పరిష్కారం, పారిశుధ్య చర్యలు, సంక్షేమ పథకాల అమలు అంశాలపై సభ్యులకు వివరించినట్లు వెల్లడించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న వార్డు సభ్యులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి షబానా, మండల పరిషత్ పర్యవేక్షకులు, 10 గ్రామ పంచాయతీల కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు

# బూర్గంపహాడ్ శివాలయంలో వైభవంగా ధ్వజస్తంభ పునః ప్రతిష్టా కార్యక్రమం






**బూర్గంపహాడ్ ఫిబ్రవరి 27 (జనంసాక్షి)** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ గంగా పార్వతీ సమేత అగస్త్యేశ్వరస్వామివారి దేవాలయంలో నూతన ధ్వజస్తంభ పునః ప్రతిష్ట కార్యక్రమం శుక్రవారం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. బుధవారం నుండి శుక్రవారం వరకు త్రయాహ్నిక ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. శు క్రవారం ఉదయం గం. 5:30 నుండి మంగళ వాయిద్యములు, మంగళ తోరణములు, వేద పారాయణము, గణపతి పూజా, పుణ్యాహవచనము, ఆలయ సంస్కారము, వాస్తు పూజ, హోమములు, వాస్తు పర్యగ్రీకరణము, గర్త పూజలు, ధాతున్యాసము, బీజన్యాసము, రత్నన్యాస కార్యక్రమాల అనంతరం జంట నాగేంద్ర పునః ప్రతిష్ట బలిపీఠ మరియు లక్ష్మీగణపతి, బాలత్రిపుర సుందరీ దేవతా ప్రతిష్టా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం ప్రాణ ప్రతిష్టా కళాన్యాసము, బింబదర్శనం, గోదర్శనం, బలిహరణ, జయాధులు, పూర్ణాహుతి, పండిత సత్కారము, మహాదాశీర్వచనము కార్యక్రమాలు నిర్వహించారు. ఆకర్షణ, వాస్తు యంత్రానికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, ద్వజస్తంభ యంత్రానికి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించిన అనంతరం స్వస్తి చాంద్రమాన విశ్వావసు నామ సం ర, ఫాల్గుణ మాస, శుక్ల ఏకాదశి శుక్రవారం ఉదయం గం. 11:34 ని లకు పునర్వసు నక్షత్రం వృషభ లగ్న సుముహూర్తాన వేద పండితుల మంత్రోచ్ఛరణలతో వేలాదిమంది భక్తుల శివనామ స్మరణలతో, మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రతిష్టాచార్యులు వారి ప్రధాన ఆధ్వర్యంలో ధ్వజస్తంభ పునః ప్రతిష్టా కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. శిలా ధ్వజస్తంభాన్ని బొల్లు రమేష్ విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన వేలాది మంది భక్తులకు దుద్దుకూరి నరేంద్ర రాణి దంపతులు ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. కార్యక్రమానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ దాతల విరాళాలతో మహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు తెలిపారు.

**- పాల్గొన్న ఎమ్మెల్యే పాయం**
శ్రీశ్రీశ్రీ గంగా పార్వతీ సమేత అగస్త్యేశ్వరస్వామి ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శివాలయంలో జరుగుతున్న ధ్వజస్తంభ పునః ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత ఆయన్ను నిర్వాహకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయకమిటీ నిర్వాహకులు ఆయన్ను శాలువాతో సత్కరించారు. ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం ఉంటుందని నిర్వాహకులకు తెలిపారు. ముందుగా ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ఆయన తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, స్థానిక సర్పంచ్ మంద నాగరాజు, సారపాక సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్, గ్రామ పెద్దలు ప్రముఖ వైద్య నిపుణులు చెన్నం సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి చెన్నం ప్రసాద్, స్థానిక ఉపసర్పంచ్ గుండె వెంకన్న, వార్డ్ మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్, గుద్దేటి ప్రవీణ్ కుమార్, భజన ప్రసాద్ లు ఉన్నారు.

# భూదాన్ భూముల్లో అక్రమ కట్టడాల తొలగింపు పై ప్రతిపక్షాల ఆరోపణలను తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ శ్రేణులు

## పేద ప్రజల పేరుతో దందాలకు పాల్పడి భూదాన్ భూములను బడా నాయకుల అండతో ఆక్రమించిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు



**కల్లూరు ఫిబ్రవరి 27(జనం సాక్షి)** భూదాన్ భూముల్లో అక్రమ కట్టడాల తొలగింపు పై ప్రతిపక్షాలు చేస్తున్న నిరాధారణమైనఆరోపణలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగాఖండించారు. శుక్రవారం కల్లూరు మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, సంతాన వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ దారా రంగ, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు మాట్లాడారు. ఖమ్మం జిల్లాలోని వెలుగుమట్ల భూదాన్ భూములను పేదల పేరుతో కబ్జా చేసి బిఆర్ఎస్ బడా నాయకుల అండదండలతో అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించిన మచ్చలేని నాయకులు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, డిప్యూటీ సీఎంబట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగిలేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లాలో పేదల భూములు లాక్కున్నారంటూ గగ్గోలు పెడుతున్న ప్రతిపక్ష నాయకులు కొద్దిగా ఆలోచించి మాట్లాడాలనీ హితవుపలికారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగినటువంటి భూదాన్ భూముల అక్రమణ విషయంపై కోర్టు తీర్పు కనుగుణంగా జరుగుతున్న దాన్ని అడ్డగోలుగా మాట్లాడడం, ప్రతిదీ రాజకీయ కోణంలో నిరాధారణమైన ఆరోపణలు చేయటం, విమర్శించడం ప్రజల్ని తప్పుదోవ పట్టించడం బిఆర్ఎస్ వారికి అలవాటుగా మారిందన్నారు. కోర్టు ఆదేశాల మేరకు అక్రమంగా నిర్మించిన నివాస గృహాలు తొలగించడం జరిగిందని, అసలైన నిరుపేదలను అర్హులైన వారిని గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్ల స్థలాలు ఇండ్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. సైబర్ నేరగాళ్ల ఆగడాలను బిఆర్ఎస్ నాయకులు పెంచి పోషిస్తున్నారని. స్థానిక సంస్థల ఎన్నికల్లో సైబర్ నేరగాళ్లు విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేశారని ఆరోపించారు. సైబర్ నేరగాళ్లకు అండగా నిలబడిన బిఆర్ఎస్ వాళ్లు దయానంద్ పై ఆరోపణలు చేయటం సిగ్గుచేటు అన్నారు. సైబర్ నేరగాళు ఘోరాలు చేసిన వారు ఏ పార్టీలో ఉన్నారు ఇవి అన్నీ తెలుసుకుని పత్రికల వారు బాధ్యతగా వ్యవహరించాలితప్ప పత్రికా స్వేచ్ఛని దుర్వినియోగం చేయకూడదు అన్నారు. అనంతరంఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ అభివృద్ధి ప్రదాత మంత్రి.తుమ్మల నాగేశ్వరరావు పై అసంబద్ధ ఆరోపణలు చేస్తూ విమర్శించడం అవాస్తవ కథనాలు ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి, పట్టణ అధ్యక్షులుషేక్ ఉస్మాన్, కౌన్సిలర్లు బీరెల్లి మాధవ్ , ఖమ్మంపాటి రాధా, భూక్యరాంబాయి, జిల్లెల్ల స్వాతి, దాసరి సుధారాణి, ఉబ్బన రాంబాబు, పెద్ద బోయిన లక్ష్మీనరసింహారావు, పలువురు,నాయకులు పాల్గొన్నారు.